దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం । 30 । జూన్ । 2026

## తైక్వాండోపై అవగాహన సదస్సు



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 29:**
భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మాస్టర్లు, తైక్వాండో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తైక్వాండో క్రీడపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట శంకరయ్య హాజరై మాట్లాడుతూ, తైక్వాండో వంటి ఒలింపిక్ క్రీడలను అభ్యసించడం ద్వారా క్రీడాకోటాలో ఉన్నత విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. ఈ క్రీడ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించి శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి. మక్బుల్ హుస్సేన్ మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి తైక్వాండో ఎంతో ఉపయోగకరమైన క్రీడ అని తెలిపారు.అనంతరం పుట్ట శంకరయ్య, ఎం.డి. మక్బుల్ హుస్సేన్‌లను అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఎల్. రమేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సమీయుద్దీన్, ట్రెజరర్ ఎస్.కే. యాకూబ్ పాషా, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పురపాలక సమస్యలపై సర్వసభ్య సమావేశం



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 29:**
ఇల్లందు పురపాలక చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియేల్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పురపాలక సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురపాలక పరిధిలోని మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు.కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఉన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో వైస్ చైర్మన్ పెండేల రాజు, కమిషనర్ సందీప్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో సీఎం మధిర సభ రద్దు



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 29:**
భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురంలో మంగళవారం నిర్వహించాల్సిన ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. అయితే రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ఎలాంటి మార్పు లేదని, హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి ముఖ్యమంత్రి నిధులను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది.ఈ విషయాన్ని కామేపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. సీఎం సభ తిరిగి నిర్వహించినప్పుడు కామేపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే మంగళవారం సాయంత్రం రైతు వేదికల వద్ద నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణ కోసం తెచ్చిన రైతు డిస్కౌంట్ వెనక్కి తీసుకోవాలి

**తొలి సమయం పెబ్బేరు జూన్ 29**
కేంద్ర ప్రభుత్వం పెంచిన పొటాష్, భాస్వారం, కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో రెండో రోజు రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ మాట్లాడుత రైతు భరోసా పథకంలో పెండింగ్లో ఉన్న గత యాసంగి మరియు ప్రస్తుత వానకాలం నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి,గత యాసంగి మరియు ప్రస్తుత వానకాలం సన్న ధాన్యం బోనస్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి, వ్యవసాయ రంగంలో విద్యుత్ ప్రైవేటీకరణకు దారితీసే రైతు డిస్కంను వెంటనే వెనక్కి తీసుకోవాలి,పొటాష్, భాస్వరం, కాంప్లెక్స్ ఎరువుల పెరిగిన ధరలను తగ్గించి రైతులకు అందుబాటులో ఉంచాలి,యూరియా




బుకింగ్ యాప్ విధానాన్ని రద్దు చేసి రైతులకు సులభంగా ఎరువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలి,రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం బ్యాంకులు తమ డిపాజిట్లలో కనీసం 18 శాతం వ్యవసాయ రంగానికి పంట రుణాలుగా అందించాలి,స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పూర్తి స్థాయిలో పంట రుణాలు మంజూరు చేయాలి, కిసాన్ సమ్మాన్ పథకాన్ని జిల్లాలోని అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలి,వ్యవసాయ విస్తరణ అధికారులు () క్లస్టర్ స్థాయిలో నేరుగా పోలాలకు వెళ్లి క్రాప్ బుకింగ్ ప్రక్రియనునిర్వహించాలి,నకిలీ, కల్తీ విత్తనాలను అరికట్టేందుకు కఠినమైన సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి,స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర () ప్రకటించి అమలు చేయాలి,జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలి.ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, డి బాల్ రెడ్డి, మాండ్ల రాజు, మండల నాయకులు జి బాలయ్య, భాస్కర్, దేవన్న, పెద్ద కాజా, సాయి లీల, రేణుక, శాంతమ్మ, లలితమ్మ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్‌కు హైదరాబాదులో ఘన సన్మానం





**తొలి సమయం, వనపర్తి జూన్ 29**
ఏపీజే కలాం లైఫ్ టైమ్ అవార్డు గ్రహీత... వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు... డా. సతీష్ యాదవ్ కు హైదరా బాదులో ఘన సన్మానం.ఈనెల 20వ తారీఖున తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అవార్డ్ అందుకున్న వనపర్తి జిల్లా వాసి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ కు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు మరియు హైదరాబాద్ సన్నిహితులు మిత్రులు కలిసి ఆదివారం రాత్రి 7:30 గంటలకు. పెద్ద ఎత్తున మియాపూర్ ఎస్.ఎం.ఆర్ కన్వెన్షన్



హాల్ లో సన్మానం చేయడం జరిగింది.అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా విశ్రాంత జిల్లా రిజిస్టర్. డామల్లారెడ్డికి కూడా ఆయనతోపాటు సన్మానం చేయడం జరిగింది. వనపర్తి జిల్లాలో చేస్తున్న సోషల్ ఎలిమెట్ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం సతీష్ యాదవ్ కు పాండిచ్చేరి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇచ్చారు. ప్రస్తుతం విద్యార్థులను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు సహాయం చేస్తున్న కార్యక్రమాలను పరిగణానికి తీసుకుని ఊటీలో ఆయనకు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందజేయడం జరిగింది. దీనికిగాను సతీష్ యాదవ్ సన్నిహితులు స్నేహితులు కలిసి పెద్ద ఎత్తున ఆయనకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నర్సిరెడ్డి లక్ష్మణ్, విశ్వనాథం, నాగభూషణం, భాస్కర్ రెడ్డి, గోపి, సుధాకర్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు బద్రీనాథ్, మహేందర్, రమేష్, సాయి , మరియు జలంధర్, శ్రీనివాస్, విశ్వనాథ్, జయదేవ్, తో పాటు హైదరాబాద్, సంగారెడ్డి వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.